

రహదారుల పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు
రోడ్ల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ పనులను "జటాయ్యు" యంత్రం సహాయంతో అతి తక్కువ సమయంలో అత్యంత సులభతరంగా పూర్తి చేయవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలిపారు. స్థానిక వి ఆర్ పీజీ కాలేజ్ వై.ఎం.సి.ఏ మైదానం సమీపంలో జటాయు యంత్రం పనితీరును కమిషనర్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జటాయు యంత్రం చిన్న చిన్న వ్యర్థాలతోపాటు కొబ్బరి బోండాలను సైతం వాక్యూమ్ ప్రెషర్ పద్ధతిలో పీల్చివేసి రోడ్లను శుభ్రపరు వస్తుందని తెలిపారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

'స్మార్ట్'ను అడ్డుకోకపోతే 'చీకటే'..!

○ఇప్పటికే 8 వేల మీటర్లు బిగింపు
○2025 నవంబర్‌కు 9 లక్షలు
○సామాన్యులకు, ప్రభుత్వానికి నష్టమే

పాలకుల మాటకు అర్థాలే వేరుగా కనిపిస్తున్నాయి... అధికారంలో లేనప్పుడు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాటలా ఉంది. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టడానికి సిద్ధం కావడంతో నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం అంగీకారం తెలిపిలింది. అదాని కంపెనీకి దోచిపెట్టడానికి సిద్ధమైందనే విమర్శలు వస్తున్నాయి. ప్రీపెయిడ్ స్మార్టు మీటర్లు కారణంగా సామాన్యులను ఇబ్బందులకు గురిచేయనుంది. ప్రభుత్వానికి ఇది పెద్ద షాకే. వీధి దీపాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామీణ, పట్టణ మంచినీటి పథకాలకు చీకట్లు అలముకోనున్నాయి. జిల్లా వ్యాపితంగా 9 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇప్పటికే జిల్లాలో ఎనిమిది వేలు బిగించారు. 2025 నవంబర్ లక్ష్యంగా మీటర్లు మిగించనున్నారు..

పజాశక్తి - నెల్లూరు ప్రతినిధి
కేంద్ర ప్రభుత్వం వ్యాపార దిగ్గజం అదాని అడుగులకు మడుగులొత్తితే. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు తానా తందానా అంటున్నాయి. గతంలో స్మార్టు మీటర్లు పెట్టాలని కేంద్రం నిర్ణయిస్తే, వైసిపి ప్రభుత్వం అంగీకరించింది. అప్పుడు ప్రతిపక్షంలో టిడిపి దీనిని తీవ్రంగా వ్యతిరేకించడంతోపాటు, తాము అదికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మరిచి స్మార్ట్ మీటర్లు బిగించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు గృహ వినియోగదారులు, వ్యాపారులు, వ్యవసాయానికి మీటర్లు బిగించడానికి సిద్ధమైంది. ఇది అమలు జరిగితే సామాన్యులకు తీవ్రమైన నష్టం జరగనుంది. ప్రస్తుతం కరెంట్ వినియోగదారులకు బిల్లులు చెల్లించడానికి 60 రోజులు సమయం ఉంది. 30 రోజులు కరెంట్ వినియోగించుకున్న తరువాత ప్రతి నెలా ఒకటో తేదీ రీడింగ్ తీసి బిల్లు ఇస్తున్నారు. అటు తరువాత 30 రోజుల వ్యవధిలో బిల్లు చెల్లించొచ్చు. స్మార్ట్ మీటర్లు పెడితే ఈ అవకాశం ఉండదు. ముందుగానే రీఛార్జ్ చేసుకొని కరెంట్ వినియోగించుకోవాలి, బ్యాలెన్స్ అయిపోయిన వెంటనే కరెంట్ కట్ అవుతుంది. అంటే 60 రోజులకు ముందే బిల్లులు చెల్లించాలి. ఇది సామాన్యులకు భారం. ఇదిలా ఉంటే ప్రభుత్వం అనేక రాయితీలతో విద్యుత్ బిల్లులు చెల్లిస్తుంది. అవి ఉంటాయో ,

ఉండవో తెలీదు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలు, గ్రామీణ, పట్టణ సురక్షిత మంచినీటి పథకాలు, పంచాయతీ, మున్సిపాలిటీల్లో వీధి దీపాలు, బిల్లులు చెల్లించడానికి కాస్త సమయం తీసుకుంటాయి. ప్రతి నెలా బిల్లులు అందవు. కలెక్టర్ కార్యాలయానికే నెలల తరబడి బిల్లులు పెండింగ్ ఉంటాయి. బడ్జెట్ వచ్చినప్పుడు చెల్లిస్తారు. స్మార్ట్ మీటర్లు పెడితే ముందుగానే రీఛార్జ్ చేయించుకోవాల్సి వస్తుంది. ఇది సాధ్యం కాని విషయం. చీకట్లలో ప్రభుత్వా కార్యాలయాలు ఉండాల్సి వస్తుంది. సామాన్యుడు 60 రోజుల ముందే బిల్లు చెల్లించాలి. ఇదే అమలు జరిగితే చీకట్లు అలుముకోనున్నాయనే విమర్శలున్నాయి...

2025కి 9లక్షల మీటర్లు బిగింపు..!

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం స్మార్ట్ మీటర్లు బిగింపు వేగంగా సాగుతున్నాయి. జిల్లా వ్యాపితంగా సుమారు 9లక్షల విద్యుత్ కలెక్షన్లు ఉన్నాయి. ఇందులో 95 వేలు వ్యవసాయ కనెక్షన్లు, 30 వేలు కమర్షియల్ కనెక్షన్లు ఉండగా మిగిలినవి గృహ వినియోగదారులు. ఇప్పటి వరకు జిల్లా వ్యాపితంగా 8 వేల స్మార్ట్ మీటర్లు బిగించారు. 2025 నవంబర్ నాటికి జిల్లాలోని మొత్తం కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అమర్చుతారు. ప్రస్తుతం సాధారణ బిల్లులు అమలు చేస్తున్నాయి. చిప్ బిగించుకునేలా మీటర్లలో వ్యవస్థ ఉంది. అన్ని మీటర్లు బిగించిన తరువాత చిప్ (ప్రీ పెయిడ్) విధానం అమలు చేయనున్నారు. ప్రస్తుతం తాము ఏమీ అమలు చేయడం లేదు. కేవలం మీటర్లు బిగిస్తున్నామని చెబుతున్నా 2025 నవంబర్ నుంచి నూతన విధానం అమలు చేస్తారని తెలుస్తోంది. దీనిపై పెద్ద ఎత్తున ఆందోళనలు రేగుతున్నాయి. ప్రజలు నష్టాన్ని గమనించి వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో చీకట్లు అలముకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రూఅప్ ఛార్జీల పేరుతో భారీగా విద్యుత్ భారాలు మోపుతున్నారు. కళ్ల ముందు జరుగుతోన్న నష్టాన్ని చూస్తు మనకెందుకులే అనుకుంటే గత పరిస్థితులు మళ్లీ పునరావృతం అయ్యే ప్రమాదం ఉంది.

మాట్లాడుతున్న డి అన్నపూర్ణమ్మ

18న ఆశా వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి -నెల్లూరు
రాష్ట్ర ప్రభుత్వం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జిఒల సర్కులర్సును వెంటనే విడుదల చేయాలని ఈనెల 18న కలెక్టరు ఆఫీసు వద్ద ధర్నా నిర్వహిస్తున్న ట్లు ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏపీ ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు యూనియన్ నాయకులతో ఈ ఏడాది ఫిబ్రవరి 9న జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జిఒలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ధర్నాలో జిల్లాలోని ఆశా వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సమ్మె నోటీస్ అందజేత

ప్రజాశక్తి -నెల్లూరు
108 ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారం కోసం కోరుతూ సమ్మె బాట పట్టనున్నట్లు 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం జిల్లా రెవెన్యూ అధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్ సతీష్ కుమార్, అధ్యక్షులు సురేష్ కార్యదర్శి నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ షాజహాన్ తదితరులు డిఆర్ఒను కలిసి 108 ఉద్యోగుల సమస్యలను వివరించారు. మాట్లాడుతూ108 సర్వీసులను నేరుగా నిర్వహించాలని, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

'కాకాణి'ని విచారించిన పోలీసులు

స్టేషన్ వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి
సోషల్ మీడియాలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారని ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, టిడిపి నేతలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయనపై వరుస కేసులు నమోదవు తున్నాయి. ఇటీవల వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. బుధవారం 11.50 నిమిషాల నుండి మధ్యాహ్నం 2.10 వరకు ఆయనను పోలీసులు ముత్తుకూరు పోలీసు స్టేషన్‌లో విచారించారు. తొలుత భారీగా వైసిపి నేతలు, కార్యకర్తలు వెంట రాగ ఆయన స్టేషన్ వద్దకు వచ్చారు. కొద్ది సేపు పోలీసులు, వైసిపి నేతలకు వాగ్వాదం జరిగింది. స్టేషన్ వద్ద ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. సిఐ నాయక్ విచారణలో పాల్గొన్నారు. సుమారు రెండు గంటపాటు జరిగిన విచారణలో పోలీసులు 53 ప్రశ్నలు వేసి, సమాధానం తీసుకున్నట్లు తెలిసింది. విచారణ అనంతరం కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ క్యాష్ కొట్టు..షాపు పట్టు అనే పోస్టు పెట్టానని, ఇందులో వాస్తవం ఉందని, దానికే పోస్టు పెట్టానన్నారు. సోమిరెడ్డి అవినీతిని భయట పెడుతూనే ఉంటానని, పోలీసుల కేసులకు భయపడే ప్రశ్న లేదన్నారు. జగన్ మోహన్‌రెడ్డి, తనపైనా అందరిపైనా కేసులు పెడుతున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత అందరి తాట తీస్తామన్నారు. ఉడత బెదిరింపులకు బెదరమని, అందరి రికార్డులు తయారుచేస్తున్నామన్నారు. సర్వేపల్లితో పాటు, నెల్లూరు జిల్లాలోని అందరి నాయకులతో చెప్పామని, రికార్డులు తయారుచేసి, కేసులు పెడుతామన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

విచారణ అనంతరం స్టేషన్ నుంచి బయటకు వస్తున్న మాజీ మంత్రి 'కాకాణి'

అక్రమ కేసులు ఎత్తివేయండి..!

ముఖ్యమంత్రికి 'నుడా' ఛైర్మన్ 'కోటంరెడ్డి' విజ్ఞప్తి

ప్రజాశక్తి -నెల్లూరు
వైసిపి హయాంలో టిడిపి కార్యకర్తలు, నేతలపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తేసేలా చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. నుడా పదవి ప్రకటన అనంతరం తాడేపల్లి కి వెళ్లిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దంపతులు తొలుత నందమూరి బాలకృష్ణని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం బాలకృష్ణతో కలిసి సిఎం చంద్ర బాబును, మంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారిద్దరిని సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. వైసిపి హయాంలో టిడిపి కార్యకర్తలపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని కోటంరెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. జిల్లా అభివద్ధికి నుడా ద్వారా చెరగని ముద్ర చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

సిఎంను సత్కరిస్తున్న కోటంరెడ్డి దంపతులు

కందుకూరును 'ప్రకాశం'లో కలపండి..

ప్రజాశక్తి-కందుకూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, ముఖ్య నేతలతో కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు .కంద ుకూరు నియోజకవర్గం లోని వివిధ అభివద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చించారు గత ఎన్నికల్లో ప్రజల కు ఇచ్చిన హామీ ప్రకారం కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లా లో కలిపే ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు :ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణను వ్యతిరేకిస్తూ కందుకూరులోని మెరిసి స్కూల్ ఆవరణంలో ఈ నెల 17న మాలల మహాగర్జన సభ నిర్వహించనున్నారు. దీనిని జయప్రదం చేయాలని కొరుతూ బుధవారం గోడపత్రికను అవష్కరించారు. ముఖ్య వక్తలు సభాధ్యక్షులు చిటితోటి శ్రీరాములు, ప్రధాన వక్తలు జూపూడి ప్రభాకర్ రావు, డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొంటారని ఆ సంఘం నాయకులు తెలిపారు.

బ్యాంక్ అకౌంట్ అనుసంధానం తప్పనిసరి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి అని ఎంపిడిఒ కోవి వెంకటేశ్వర రావు స్పష్టం చేశారు. మండలం ఇస్కపాలెంలో బుధవా రం ఏర్పాటు చేసిన పోస్టల్ అకౌంట్స్ శిబిరాన్ని ఆయన సందర్శించారు.18 సంవత్సరాల పైబడి వున్న 7500 మంది బ్యాంక్ ఖాతాలు నేటికీ ఎన్‌సిపిఐతో అ నుసంధానం కాలేదని తెలిపారు.

పాఠశాలలో ఆధార్ క్యాంప్

ప్రజాశక్తి -గుడ్లూరు : పాఠశాల విద్యార్థుల కోసం గుడ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాట్లు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మో హన్రావు బుధవారం తెలిపారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పుట్టిన తేదీ, తదితర సర్టిఫికెట్ల కోసం ఆధార్ కార్డులు తప్పులు సరిచేసి నూతన కార్డులు ఇచ్చేం దుకు ఈ ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సద్వినియోగం చేసు కోవాలన్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండలంలో ప్రతి గ్రామాన్ని అభివద్ధి చేసే విధంగా ఒక్కొక్క గ్రామానికి కనీసం 20 పనులును గుర్తించేందుకు గుడ్లూరు మండల పరిషత్తు కార్యాల యంలో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహిం చారు మండలంలోని సర్పంచులు కార్య దర్శులు ఎంపిటీసీ సభ్యులకి శిక్షణ తరగతులు ప్రణాళికలు తయారు చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు

కందుకూరు : ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ శాసనమండలి విప్ గా నియమితులైన సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికష్ణ శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. తన మిత్రుడు కంచర్ల శ్రీకాంత్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో శాసనమండలి విప్ గా నియమించబడటం సంతోషకరమన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లాలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కార్యదర్శి కుమార్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రేబాలవారివీధిలోని రేబాల పట్టాభిరామిరెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీన దివంగత ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం రోజున గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు.

విద్యార్థులకు అవగాహన

నెల్లూరు : ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రామ్‌లో భాగంగా ఐటిసి లిమిటెడ్ సహకారంతో ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో బుధవారం వెంకటాచలం మండలం లోని జెడ్ పీ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అయోడిన్ లోపం వల్ల కలిగే నష్టాలను వివరించారు.

ప్రజలపై విద్యుత్ భారాలు సరికాదు

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-కందుకూరు
ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. కందుకూరు పట్టణ సిపిఎం 11వ మహాసభలు సిపిఎం నాయకులు డి రామ్మూర్తి ,ఎం మల్లికార్జునరావు అధ్యక్షతన బుధవారం జరిగాయి. మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికలకు ముందు వైసిపి ప్రభుత్వం కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచిందని, తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోమని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు.. ఆ మాటలు గాలికొదిలేసి ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపడం ఏమిటని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు .ఈ మీటర్లు పెట్టడం వల్ల ప్రజలు కరెంటు కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందన్నారు. ఇసుక ఉచితంగా ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, . ఉచిత ఇసుక ఎక్కడ లభించడం లేదన్నారు.ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టులు పుంజుకుంటున్నారని దానికి ఉదాహరణ శ్రీలంక ,నేపాల్ దేశాలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అజయ్ కుమార్ చెప్పారు. ఈ మహాసభలో సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య, జి వెంకటేశ్వర్లు, జివిబి కుమార్ , ఎస్ఎ గౌస్ తదితరులు మాటా ్డారు. సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

జెండా ఆవిష్కరిస్తున్న సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య

కందుకూరు పట్టణ సమగ్రాభివృద్ధికి చర్యలు

కందుకూరు పట్టణ సమగ్ర అభివద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జరిగిన కందుకూరు పట్టణ సిపిఎం 11వ మహాసభ డిమాండ్ చేసింది. కందుకూరు పట్టణ సిపిఎం మహాసభలు డి రామ్మూర్తి, ఎం మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగాయి .మహాసభలో కందుకూరు డివిజన్ కేంద్రంగా ఏర్పడి 100 ఏళ్లు అయినప్పటికీ అభివద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని మహాసభ అభిప్రాయపడింది. 35 సంవత్సరాల కిందట కందుకూరు మున్సిపాలిటీ ఏర్పడినప్పటికీ తగిన అభివద్ధి జరగలేదని తీర్మానం చేసింది. కందుకూరు. పట్టణానికి ఉత్తర బైపాస్ రోడ్డు ను నిర్మించాలని మహాసభ డిమాండ్ చేసింది. 60వేలకు పైగా జనాభా ఉన్నప్పటికీ కందుకూరు పట్టణంలో మినీ స్టేడియం లేదని దానిని ఏర్పాటు చేయాలని కూడా సిపిఎం ఓ తీర్మానం చేసింది. పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసింది.

కందుకూరు సిపిఎం పట్టణ కార్యదర్శిగా ఎస్ఎ.గౌస్

సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ కార్యదర్శిగా ఎస్ఎ గౌస్ తిరిగి ఎన్నికయ్యారు. కందుకూరు పట్టణ సిపిఎం 11వ మహాసభలు బుధవారం డి రామ్మూర్తి ,ఎం మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగాయి. మహాసభలో 13 మంది నూతన కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు కార్యదర్శిగా గౌస్‌ను ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ సభ్యులుగా ఎం ఎం మల్లికార్జునరావు, నాదెళ్ల కోటేశ్వరరావు ,టి వెంకట్రావు, ఎస్ పవన్ కుమార్ ,ఎస్.కె మున్వర్ సుల్తానా, ఎం పద్మ, ఎస్‌కె మల్లికా, ఎస్ కే అస్మా , అనురాధ డి రామ్మూర్తి, తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యాం

ఎస్‌కెగౌస్

కందుకూరులో ఎడతెరపిలేని వర్షం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ప్రాంతంలో మూడో రోజు కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ప్రజల జీవనానికి అసౌకర్యం కలిగిస్తున్నాయి. బుధవారం కందుకూరు డివిజన్లోని ఏడు మండలాలలో 444.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.వలేటివారిపాలెం మండలంలో 49.8 మిల్లీమీటర్లు ,కందుకూరు మండలంలో 69.4 మిల్లీమీటర్లు, లింగసముద్రం మండలంలో 53.8 మిల్లీమీటర్లు, గుడ్లూరు మండలంలో 90 మిల్లీమీటర్లు ,ఉలవపాడు మండలంలో 97.2 మిల్లీమీటర్లు, వరికుంటపాడు మండలంలో 12.4మిల్లీమీటర్లు, కొండాపురం మండలంలో 69 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. వర్షం కారణంగా అనేక వాగులు ,వంకలు ప్రవహించాయి.

కందుకూరు డిపోలో నిలిచిన నీరు

పలుచోట్ల సిపిఎం ప్రజాపోరు

తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలం లోని పోట్లపూడి, పేడూరు, కొలిదెబ్బ టి పి గూడూరు ప్రాంతాల్లో బుధవారం సిపిఎం ప్రజా పోరు కార్యక్రమం సాగింది. సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ అధిక ధరలు, నిరుద్యోగ సమస్య పెరిగిన విద్యుత్ ఛార్జీలు మహిళలు పిల్లలు, దళిత మహిళలపై అత్యాచారాలు, దాడులు నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14న తహాశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం కార్యకర్తలు, అనుబంధ సంస్థల ప్రతినిధులు. ప్రజలు పాల్గొన్నారు.

గుడ్లూరులో..

గుడ్లూరు : ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎంతలపెట్టిన ప్రజా పోరు యాత్రలో భాగంగా 5వ రోజు గుడ్లూరు హైస్కూల్ సంఘంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, నిత్యవసర సరుకుర ధరలు తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. హై స్కూల్ సంఘంలో పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు అందక ఇబ్బందులుపడుతున్నామని సిపిఎం బందందృష్టి కితెచ్చారు. వెంటనే హైస్కూల్ సంఘంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. సిపిఎం గుడ్లూరు శాఖ కార్యదర్శి, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున ప్రజా కళాకారుడు పాలకీర్తి నాగేశ్వరరావు, కె నారాయణ, పి కోటమ్మ, ఉన్నారు.

నెల్లూరులో..

నెల్లూరు : సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పోరు ఐదవ రోజు కార్యక్రమం కోటమిట్ట సెంటర్ నుంచి ప్రారంభమై కుక్కల గుంట, సంతపేట మీదుగా రంగనా యకులపేట వరకు బుధవారం నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం సీనియర్ నాయకులు పి చంద్రారెడ్డి మాట్లాడారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్,బీపీ నరసింహ,కత్తి పద్మ, శాఖా కార్యదర్శులు సయ్యద్. అమాన్, మట్టిపాటి శ్రీనివాసులు ,అశోక్, భాగ్యమ్మ పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'..

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కోవూరు, పందలపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా వి రాము మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు మినుము, వరి,పొగాకు, మిరప పంటలలో నీరు నిల్వ ఉండకుండా కాలువలు తీసుకొని నీటిని బయటకు పంపాలని తెలిపారు.కోవూరు ఉప సర్పంచ్ కాకుమాని వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.నాగరాజు, జి రోజి రెండు గ్రామాల రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని అమ్మవారిపాలెం, గుడ్లూరు-1 రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడవిరాజుపాలెం వరి నాట్లు వేయుచున్న పొలాన్ని సందర్శించి సూచనలుచేశారు. గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ ఉద్యాన/వ్యవసాయ సహాయకులు హరికష్ణ , సౌభాగ్యవతి ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : వైసిపి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెమిడిదపాడు వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ తాటితోటి రాఘవ, సర్పంచ్ చిత్తారి మల్లి కార్జునరావు ప్రజలకు సూచించారు. ఈ మేరకు వారు ఓ ప్రకటన విడుదల చేశారు. వర్షాల నేపథ్యంలో కందుకూరు నియో జకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు మండల రైతులను, ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మండల కేంద్రాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని వారు అధికారులను కోరారు. వైసిపి నాయకులు కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తారని వారు తెలిపారు.

చిత్తారిమల్లికార్జు న్‌రావు, సర్పంచ్

తాటితోటి రాఘవ, మాజీ సర్పంచ్

పన్నులు సకాలంలో చెల్లించండి..

ప్రజాశక్తి -నెల్లూరు : నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి నగరం అభివద్ధికి బాధ్యతగా బకాయిదారులంతా సహకరించాలని కమిషనర్ తెలియజేశారు. స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా స్థానిక మినీ బైపాస్ లోని వివిధ కమర్షియల్ బిల్డింగులు, నూతన భవన నిర్మాణాలను వివిధ విభాగాల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతుల మేరకు భవన నిర్మాణాలు జరిగాయా లేదా అని తెలుసుకునేందుకు భవనాలకు కొలతలు వేయించి చెక్ చేశారు. కమర్షియల్ బిల్డింగ్ లకు రెసిడెన్షియల్ అసెస్మెంట్ ఏమైనా జారీ చేశారా అని సంబంధిత దస్త్రాలను కమిషనర్ పరిశీలించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కష్ణ కిషోర్, డిప్యూటీ సిటీ ప్లానర్,అసిస్టెంట్ సిటీ ప్లానర్, రెవెన్యూ ఆఫీసర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డులు ప్రదానం

తోటపల్లిగూడూరు దేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదా రు (ఐపిపి) తోటపల్లి గూడూరు మండలంలోని ఎస్. ఈ. ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అత్యంత ప్రతిష్టాత్మ కమైన ఏడు 5ఎస్ అవార్డులను దక్కించుకొంది. క్వాలి టీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియ (క్యూసీఎఫ్ఐ) క్వాలి టీ సర్కిల్‌లపై తిరుపతిలో నిర్వహించిన10వ కన్వెన్షన్ లో ఈ ఏడు 5ఎస్ అవార్డులను గెలుచుకున్నట్లు సీఈఓ రాఘవ త్రివేది బుధవారం ప్రకటించారు. ఇందులో ఉత్తమ కైజెన్‌లకు 4 గోల్డ్ అవార్డులు అందు కోగా, సస్టనెన్స్ ఆర్గనైజేషన్, బెస్ట్ ఫెసిలిటేటర్ మరియు బెస్ట్ ప్రెజెంటేష న్‌కు ఒక్కో అవార్డు లభించాయని సీఈఓ తెలిపారు. అవార్డులను సంస్థ తరపున హెచ్‌ఆర్ హెడ్ సిహెచ్.డి. శం కర్ ప్రసాద్, వెంకటేశన్ సేతు నాథన్, హెడ్ -సేఫ్టీ (ప్రాజెక్ట్ - 2), శ్రీనివాస్ బివి, హెడ్-ఆపరేషన్స్ (ప్రాజెక్ట్-1) బందం సభ్యులతో కలిసి అందు కున్నారని రాఘవ త్రివేధి పేర్కొన్నారు.

వర్షాలపై అప్రమత్తం : ఇంటూరి

కందుకూరు : భారీ వర్షాల నేపథ్యంలో పశువుల కాపర్లు, పొలాల్లో పనిచేసే రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు గ్రామ సచివాలయ వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

పలు ప్రాంతాలలో తాత్కాలిక మరమ్మతులు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని కప్పరాళ్ల తిప్ప, కొత్తూరు, కొండ బిట్రగుంట గిరిజన కాలనీ,తాళ్లూరు గ్రామాలలో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాలకు ప్రతిసారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను స్థానిక నాయకులు టిడిపి మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు దృష్టికి తీసుకొని వెళ్లడంతో బుధవారం అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారని, ప్రజలు అత్యవసరమైతే బయటికి రావాలి అని, మండలంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఎవరు చెట్ల కింద బయటకు రావద్దని తెలిపారు. కార్యక్రమంలో తిప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు మనోహర్, ఎజ్రేల్, ఎండిఒ ఏఓ గోవిందరావు, రవి, కాంతి కుమార్, పంచాయతీ సెక్రెటరీ అబ్దుల్ జహీర్, స్థానిక టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-వింజమూరు: మండల పరిధిలోని తక్కెళ్లపాడు లెక్కల వారి పాలెం గ్రామ రైతులు వింజమూరు లోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట విద్యుత్ కోతలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వేళాపాళా లేకుండా కరెంటు కోతలు విధించడం దారుణం మన్నారు. ఈ ఇబ్బందులను ఎన్నో మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. సకాలంలో పొలాలకు సాగునీరు లేకపోవడంతో వరి నాట్లు వేసినా పంటలు ఎండిపోతున్నాయన్నారు. తమ ఆవేదన్ని వ్యక్తం చేశారు. రైతులు ఎంత కష్టపడి పంటలు వేసినా సకాలంలో ఆ పంటలకు నీరు అందడంలేదన్నారు. వేసిన పంటలు పొలాల్లోనే ఎండి పోతున్నాయన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కరెంటు కోతలను నిరోధించాలని, రైతులకు నిరంతరాయంగా కరెంటును అందించాలని కోరారు.కార్యక్రమంలో రైతులు ప్రజలు పాల్గొన్నారు.

విజేతకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కావలి: బాలలదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ ద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు మూడు రోజుల పాటు ఆటల పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించి, ఒక రోజు ముందు గానే బుధవారం బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్ర నాయుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్రా.రఘు కుమార్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేలూరు జయచంద్రనాయుడు, బుర్రా.రఘు కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి సం వత్సరం నవంబర్ 14 వ తేదీన బాలలదినోత్సవాన్ని జ రు పు కొం టా మ ని తెలిపారు.నెహ్రూకి నివా ళి గా ఈ బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా పిల్లలకు ఆటల పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించి బహు మతులను అందజేయడం సంతో షంగా ఉందని తెలిపారు.పిల్లలందరూ చక్కగా చదువుకొని,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

భూ సమస్యలపై గ్రామసభలు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని సింగనపల్లి గ్రామ సచివాలయంలో భూముల రీ సర్వే సమస్యల పరిష్కారానికి రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల భూములను భూ రీ సర్వే చేయగా భూ రీ సర్వే లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నా మన్నారు.రైతులు భూసమస్యలు ఉంటే గ్రామ సభలద్వారా పరిష్కరించు కోవచ్చున్నారు. భూసమస్యలపై 21అర్జీలు వచ్చా యన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ సుదర్శన్ రెడ్డి, విఆర్ఒ రాజశేఖర్,, టీడీపీ నాయకులు రేవూరు సుధాకర్ రెడ్డి, ఆవులపోలు ప్రసాద్, రఘురామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, వైసీపీ నాయకులు రాచాల శ్రీనివాసులు యాదవ్, చిరిపిరెడ్డి భాస్కర్ రెడ్డి, రేవూరు వేణుగోపాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో గురువారం నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన స్థానిక దళితవాడ పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో నెహ్రూ గొప్పతనం పై వ్యాసరచన వకత్వ డ్రాయింగ్ వంటి పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం షబ్బీర్, ఉపాధ్యాయులు రామకృష్ణ, అంగన్‌వాడీ సిబ్బంది, ఐఈఆర్‌టిలు సుభాష్, చంద్రబోస్, నందిత పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించండి
మండలిలో ఎంఎల్‌సి పర్వతరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజేషన్ చేయాలని ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. మంగళవారం శాసనమండలిలో ఆయన ఈ విషయం ప్రస్తావించారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ కోసం జీఓ 114 తీసుకువచ్చిందని.. అయితే దీని ప్రకారం కొన్ని డిపార్ట్‌మెంటుల్లో కొంతమంది ఉద్యోగులు మాత్రమే రెగ్యులర్ అయ్యారని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న 3618 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు రెగ్యులర్ కాలేకపోయారని తెలియజేశారు. అనేక సంవత్సరాల నుంచి లెక్చరర్లు దీని కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నామని కోరారు. కాంట్రాక్ట్ లెక్చరర్లు అందరినీ రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కరాటే విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల 10న మంగళగిరిలో జరిగిన తొమ్మిదవ జాతీయ కరాటే పోటీల్లో నెల్లూరు నగరంలోని అవెన్యూ సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. గోల్డ్ మెడల్ 9, సిల్వర్ మెడల్4, కాంస్య పతకాలు సాధించారు. కరాటే ట్రైనర్ జగదీష్, సోషల్ టీచర్ సంధ్య, గైడెన్స్‌గా వ్యవహరించారు. ఈసందర్భంగా విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ పెనుబల్లి కృష్ణ చైతన్య, ప్రన్సిపల్ శ్వేత సంధ్య, వైస్ ప్రిన్సిపల్ సురేష్‌బాబు, విద్యార్థులకు మెడల్స్ అదజేశారు. అభినందనలు తెలిపారు.

పలుచోట్ల అధ్వానంగా రోడ్లు..

అవస్థల్లో ప్రజలు, వాహనదారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల రోడ్లు గుంతల మయంగా ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని లు రోడ్లను వారు పరిశీలించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అడుగడుగునా గుంతలుగా తయారైన రోడ్లతో వాహన చోదకులు నరకం అనుభవిస్తున్నారని ఆర్ అండ్ బి అధికారులు పాలకవర్గం గమనించి గుంతలమయంగా అయినా రోడ్ల మరమ్మతులను చేయాలని డిమాండ్ చేశారు..

ఆత్మకూరు మున్సిపాలిటీ ఏర్పడిన అనంతరం నెల్లూరు పాలెం, ఆత్మకూరు రహదారిని నాలుగు లైన్లు రహదారిగా వెంకట్రావుపల్లి కూడలి- ఆత్మకూరు బైపాస్ రహదారిని రెండు లైన్లు రహదారిగా ఏర్పడ్డాయి. నెల్లూరు పాలెం నుంచి సోమశిల రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మించాలి అయితే పాత ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం వరకు నిర్మించారు.. అనంతరం విస్తరణ భూ సేకరణ పనులు నిలిచిపోయాయి.. కొన్నేళ్ల క్రితం ఏడేళ్ల క్రితం వాహనాల రద్దీకి అనుగుణంగా నాలుగు లైన్ల రహదారిగా నెల్లూరు పాలెం- సోమశిల రోడ్డు సెంటర్ వరకు విస్తరిం చాలని పనులు చేపట్టారు.. పూర్తిస్థాయిలో పనులు జరగకపోవడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే ట్రాఫిక్ సమస్యలు ఎలా ఉంటుంది... ఈ ట్రాఫిక్ సమస్యతో ప్రజలు విసిగిపోతున్నారని ఒకపక్క పెద్ద పెద్ద గుంతలతో ఏర్పడ్డ రోడ్డు మరోపక్క ఇరుకైన రోడ్డుతో ప్రజలు వాహనాల నడపాలంటే బెంబేలెత్తుతున్నారు. ఆత్మకూరులో జిల్లా ప్రభుత్వ వైద్యశాల , ఆరు ప్రైవేటు వైద్యశాలలు అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో నిత్యం ప్రజల రాకపోకలు ప్రాంతం రద్దీగా ఉంటుంది.. కాబట్టి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఈ రోడ్డు గుంతలను పుట్టించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటారని సిపిఎం పార్టీ నాయకులు కోరారు.

ఆత్మకూరులో

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని బస్టాండ్ సెంటర్లో చిన్నపాటి వర్షం పడిన రోడ్డులో నీళ్లు నిల్వ ఉండి, అటు వెళ్లే వాహనదారులకు, ఇతర గ్రామాల నుండి మండలానికి వచ్చే ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ప్రధానంగా ఇటీవల రోడ్డును ఆక్రమించి అటువైపు ఉండే షాపు యజమానులు అక్రమ కట్టడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. జిల్లా అధికారులు ఈ విషయాన్ని గమనించి అక్రమ కట్టడాలను తొలగించి, రోడ్డును వెడల్పు చేసి కాలువలు నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిసార్ అహ్మద్, సిఐటియు నాయకులు షేక్ గయాజ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అస్లాం, తదితరులు తెలియజేశారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మేజర్ పంచాయతీలోని కొత్త హరిజన వాడ బ్రహ్మణగారి గుడి సమీపంలో సరైన రోడ్డు మార్గం డ్రెయినేజీ కాలువలు లేక ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సిమెంటు రోడ్డు, డ్రెయినేజీ కాలువ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నావని భారీ వర్షాలకు నీరు చేరి విషపురుగులు ఇళ్లల్లోకి చేరుతున్నాయని పలుమార్లు అధికారులకు, నాయకులకు సమస్యను విన్నవించుకున్న తమ గోడును ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలవేళ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రదక్షిణలు చేసి ఓట్లు వేయించుకుంటున్నారని ,అనంతరం తమ సమస్యను ఎవరు పరిష్కరించటం లేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి రోడ్డు మార్గాన్ని డ్రెయినేజీ కాలువను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఎఎస్‌పేటలో

"మేం నెల్లూరు జిల్లాలోనే ఉంటాం"

అసెంబ్లీ గూడూరు ఎంఎల్‌ఎ పాశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

గత ప్రభుత్వం జిల్లా విభజన విషయంలో అడ్డదిడ్డంగా వ్యవహరించిందని, గూడూరు నియోజకవర్గాన్ని తీసుకెళ్లి తిరుపతిలో కలిపింది. మళ్లీ తమను నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని గూడూరు ఎంఎల్‌ఎ పాశం సునీల్‌కుమార్ అసెంబ్లీలో కోరారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగస్తులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.నారా లోకేష్ గూడూరు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు స్థానిక ప్రజలు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారని గూడూరు నుంచి తప్పకుండా నెల్లూరులో కలుపుతామని హామీ ఇచ్చారన్నారు. నెల్లూరు జిల్లాలోనే గూడూరు ఉండటం వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది మా ప్రజల కోరిక అని అందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు.

గూడూరు ఎంఎల్‌ఎ పాశం సునీల్‌కుమార్

పలుచోట్ల సిపిఎం ప్రజాపోరు

ప్రజాశక్తి-కొడవలూరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత వారం రోజులు నుంచి పలు గ్రామాల్లో ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆ సమస్యలపై నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోనె దయాకర్ తెలిపారు. ఈ ధర్నాలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాశక్తి-కావలి

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆరవ రోజైన బుధవారం పట్టణంలో జెండా చెట్టు సెంటర్, ఒంగోలు బస్టాండ్, బ్రిడ్జి సెంటర్, ఆర్టీసీ సెంటర్ లలో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య, బి.కృష్ణయ్య, కే.చెన్నయ్య, షేక్ . మస్తాన్, లు మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు, డ్రెయినేజీ లు అస్తవ్యస్తంగా ఉన్నా యని,ప్రజలు రాకపోకలకు ఇబ్బం దులు పడుతున్నారన్నారు.అంతే కాకుండా వర్షాలు పడినప్పుడు రోడ్లన్నీ జలమయమై నీళ్లు రోడ్ల మీద ప్రవహిస్తుం డడంతో వాహన దారులు, ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలను చేపట్టాల న్నారు.పట్టణ ప్రజలకు కలుషితం లేని మంచినీటిని అందించాలని, సీజనల్ వ్యాధులపై అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గురువారం ఆర్‌డిఒ కార్యాయం వద్ద జరుగు ధర్నాలో పట్టణ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

కావలిలో

ప్రజాశక్తి-ఉదయగిరి

సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడే రమణయ్య ఏపీ రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ లో బుధవారం ఆందోళన వ్యక్తం చేసి వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులో అన్యాయం జరిగిందన్నారు. అవసరమైన బడ్జెట్ను విడుదల చేసి వెలుగొండను పూర్తిస్థాయిలో పూర్తి చేసి మెట్ట ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించాలన్నారు. వెలుగొండలో అంతర్భాగమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ సీతారాం సాగర్ ప్రాజెక్టు పనులను ప్రారంభించాలన్నారు. నాయకులు ప్రారంభించిన శిలాఫలకాలు సమాధుల శిలాఫలకాలుగా దర్శనమిస్తున్న వాటి పనులను కూడా పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ప్రజా సమస్యలపై - ప్రజాపోరు నేడు 14వ తేదీ సిపిఎం ఆధ్వర్యంలో అధిక ధరలు , కరెంట్ ఛార్జీలు, తగ్గించాలని నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు అన్నారు.. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తహశీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని తెలియ జేశారు..పట్టణంలోని ప్రజా పోరు కరపత్రాలను ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

ఆత్మకూరులో

రైల్వే డిఆర్‌ఎంను కలిసిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-కావలి.: విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్‌ఎం) నరేంద్ర పాటిల్‌ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం విజయవాడ లోని ఆయన కార్యాలయంలో కలిశారు.కావలి నియోజకవర్గంకు సంబందించిన పలు రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఫ్లై ఓవర్, అండర్ పాస్ బ్రిడ్జిలకు సంబందించిన పలు ప్రతిపాదనలు, పెండింగ్‌లో ఉన్న పనులకు సంబందించిన వినతి పత్రాలను శాసనసభ్యులు డిఆర్‌ఎంకు అందజేశారు. ఎమ్మెల్యే తెలిపిన ప్రతి ప్రతిపాదనకు డిఆర్‌ఎం సానుకూలంగా స్పందించారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

14న విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-కావలి: డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో డి.ఆర్ పేరు మీద ఇటీవల జరిపిన సాంస్కృతిక, క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం ఉదయం 11 గంటలకు జవహర్ భారతి కళాశాల ఎంఎం హాలులో బహుమతులు ఇవ్వబడును. ముఖ్య అతిథులుగా కావలి డిఎస్‌పి .శ్రీధర్ , కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ పాల్గొంటారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విచిత్ర వేషధారణ(ఫ్యాన్సీ డ్రస్) పోటీలు కూడా జరుగుతా యని డా " రామ్ సెంటర్ విశ్వోదయడైరెక్టర్, కూనం తాతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం నుంచి ప్రాంభమైనట్లు ఇన్‌ఛార్జి గ్రంథాలయ అధికారి డి నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో 6 నుంచి 9 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలలో పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి 21న బహు మతులు ప్రదానం జరుగుతుందని తెలిపారు. గ్రామ పెద్దలు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారోత్సవాలు నిర్వహణలో సహకరించి జయప్రదం చేయాలని కోరారు.

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరీ బాధ్యత

ప్రజాశక్తి-ఉదయగిరి: అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరీ బాధ్యతని జిల్లా అటవీశాఖ అధికారి కదిరి మహబూబ్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఆయన ఉదయగిరి అటవీశాఖ రేంజ్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం రేంజ్ పరిధిలోని సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు. రేంజ్ పరిధిలో ఉన్న ప్రధానమైన నర్సరీలు ప్లాంటేషన్ పనులను తనిఖీ చేశారు. అటవీ ప్రాంతంలో కొత్త వ్యక్తుల కదలికలపై ఎప్పటిక ప్పుడు సిబ్బందితో నిఘా ఉంచుతున్నామన్నారు. అటువంటి వారి కదలికలు గ్రామాలలో కనపడితే సమాచారం అంది ఇవ్వాలన్నారు.

పులి చక్రపాణికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం ఒకటో వార్డు మద్దూరుపాడుకు చెందిన పులి చైతన్య ఇటీవల రో డ్డు ప్రమా దానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా బుధవారం మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పులి చక్రపాణి కుటుంబాన్ని పరామర్శిం చారు.ఆయన వెంట వైసిపి నాయకులు కొమరి రాజు,కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, తదితరులున్నారు.

అనంతసాగరంలో

పలుచోట్ల పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని అనంతసాగరం 1, 2 గ్రామ రైతుసేవ కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలోమండల వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో జీవన ఎరువులు జీవ సంబంధ ఉత్పత్తులతో పంట రక్షణ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మైమున్నీశా, విహెచ్ఎ యశోద, విఎఎ ఎర్రగంగు సుబ్బరాయుడు, కేతా శ్రీనివాసులు రెడ్డి, రాచకొండ వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలంలోని అప్పారావు పాలెం, బట్టేపాడు , రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. దేవసేనమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏమైనా మాట్లాడుతూ వరి సాగులో సమగ్ర విలువలు యాజమాన్యం పాటించాలన్నారు. భూసార పరీక్షలు అనుగుణంగా ఎరువులు వాడాలన్నారు.. రసాయన ఎరువులతో పాటు సేంద్రియ, జీవన ఎరువులను తప్పనిసరిగా వరి సాగులో వాడాలన్నారు. యూరియా వంటి నత్రజని ఎరువులను దపాలుగా వాడడంతో పాటు పొటాష్ ఎరువులను తప్పనిసరిగా వరి సాగులో వినియోగించాలని సూచించారు.. నానో డీఏపీ యూరియా పై అవగాహన కలిగి తప్పనిసరిగా పంట దశలో వాడాలన్నారు. విత్తన శుద్ధి నారుమడి యాజమాన్యం పై రైతుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు మాట్లాడుతూ బట్టేపాడు,అప్పారావుపాలెం గ్రామాలలో సేకరించిన భూసార పరీక్ష ఫలితాలను రైతులకు వివరించడం జరిగింది. అనంతరం రెండు గ్రామాలలో పూసార పరీక్ష ఫలితాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఝాన్సీ రాణి , అర్చన , వీహెచ్ఎ రఫీ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

రైతులు విశిక్షణారహితంగా రసాయన పురుగు మందులు అధికంగా వాడడం ద్వారా పంటకు మేలు చేసే మిత్ర పురుగులు నష్టం జరుగుతుందని కోవూరు ఏ డి ఏ డి .సుజాత చెప్పారు. ఆమె బుధవారం కొడవలూరు మండలం యల్లాయపాలెం లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పంట పొలం గట్లపై బంతి ఆవాలు చెట్లు నాటడం వల్ల పంటకు తెగుళ్లు రాకుండా రక్షిత పంటలుగా ఉంటాయన్నారు. ఊరిలో వీలైనంతవరకు లేత నారు చేసుకుంటే పిలకలు బాగా వచ్చి అధిక దిగబడి వచ్చే అవకాశం ఉంటుందని రైతులకు సూచించారు. ఆర్ఎన్ఆర్ 15 0 48 రకంలో 44 దుబ్బులు బిపిటి 52 04 రకంలో 33 లేక 44 దుబ్బులు ఉండేలాగా రైతు దష్టి పెట్టాలని తెలియజేశారు.

మాట్లాడుతున్న అధికారి

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి:, దుత్తలూరు మండలాల పంచాయతీ కార్యదర్శులు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోస్వర్ణ గ్రామ పంచాయతీ వెబ్సైట్ పై పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి దుత్తలూరు మండలాల పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు హాజరైనట్లు ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల పూర్తి వివరాలు ప్రభుత్వ ఆస్తులు పన్నులు ఆన్లైన్ పై శిక్షణ ఇచ్చారన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొడవలూరు మండల కేంద్రమైన కొడవలూరు గ్రంథాలయంలో గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు లైబ్రరీయన్ రాజేశ్వరి తెలిపారు. ఆమె బుధవారం నాడు బ్రోచర్ మండల విద్యాశాఖ అధికారి వసంతకుమారి చేత ఆవిష్కరింపజేశారు. ఈ వారోత్సవాల్లో ప్రతిరోజూ పిల్లలు పెద్దలు పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

పరిశీలిస్తున్న దృశ్యం

డ్రెయిన్‌లలో సిల్ట్ తొలగింపు

ప్రజాశక్తి-కావలి: కావలిలో మంగళ, బుధవారాలలో కురిసిన వర్షంతో రామమూర్తిపేట ఎ.ఎం.బేకరి ప్రాంతం పక్కన గల ముసునూరు మందాటి చెరువు మెయిన్ డ్రెయిన్ వద్ద వర్షపు నీటితో చెత్తాచెదారాలతో నిండింది.కావలి మునిసిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ ఆదేశాలతో చెత్తా చెదారాలను (సిల్ట్) ను శానిటేషన్ విభాగం వారిచే తొలగించారు. పురపాలక సంఘ కమిషనరు మెయిన్ డ్రెయిన్‌లో నిలిచి ఉన్న చెత్తాచెదారాలను దగ్గర ఉండి తొలగించి నీరుపారుదల ఆటంకం కలుగకుండా చేశారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా 'తటవర్తి'

ప్రజాశక్తి-కావలి: కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కావలి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి "తటవర్తి వాసు" నియమితులైనారు. ఈ సందర్భంగామంగళవారం వాసు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి కషి చేస్తానని తెలిపారు. అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, యువనేత లోకేష్.కి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డికి కతజ్ఞతలు తెలిపారు

సభ్యత్వాలను వేగవంతంచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పార్టీ సభ్యత్వాలను వేగవంతం చేయాలని శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులకు, మండల, పంచాయతీ, గ్రామ నాయకులకు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలకు పార్టీ అభిమానులు సభ్యత్వాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా మండల, పంచాయతీ, గ్రామ క్లస్టర్, యూనిట్, బూత్ పరిధిలోని ప్రతి కార్యకర్తతో సభ్యత్వ అవసరాన్ని 5 లక్షల ఇన్సురెన్సు వర్తింపు విషయం వివరించి అత్యధికంగా సభ్యత్వాలు చేయాలని కోరారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని 25 గ్రామపంచాయతీలలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. మండలంలో సభ్యత్వాలు 6000 పైగా సభ్యత్వాలు నమోదయ్యాయి. తెలుగుదేశం శాశ్వత సభ్యత్వం ఇద్దరు తీసుకున్నారు. మండలంలో గ్రామాలలో పోటాపోటీగా సభ్యత్వాలు చేస్తున్నారు. ప్రతిరోజూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజుసభ్యత్వ నమోదుపై గ్రామాలను సందర్శిస్తూ తన వంతు కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామంలో రోజు యాభై సభ్యతాలు నమోదు అవుతున్నాయి. సభ్యత్వ నమోదుకు 40 రోజులు గడువు ఉంది. నియోజకవర్గంలో అనంతసాగరం మండలం మూడో స్థానంలో ఉందని టిడిపి నాయకులు తెలిపారు.

డాక్యుమెంట్లు పోయినవి

లింగారెడ్డి సుబ్బారెడ్డి, తండ్రి **కృష్ణారెడ్డి,** ఇంటి నెం.1-1, ఎం.డి.ఓ. ఆఫీస్ వీధి, జలదంకి అను నాకు చెందిన **461/2009,462/2009 నెంబర్లు** గల ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు **తే09-11-2024ది** న కావలి జనతాపేటలో జెరాక్స్ షాప్‌కు పోతుండగా పోయినవి. దొరికిన వారు నాకు చేర్చగలరు.

ఇట్లు,
లింగారెడ్డి సుబ్బారెడ్డి
సెల్: **9182364099**